


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి | శుక్రవారం, 06-10-2023 | సంపుటి : 06 | సంచిక : 35 | పేజీలు : 8 | వెల : రూ 3-00

## రసాయన శాస్త్రంలో ముగ్గురికి
# నోబెల్ పురస్కారం



స్టాక్‌హోం, అక్టోబర్ 5( విభారె) : వివిధ రంగాలలో ప్రజ్ఞావంతులకు నోబెల్ పురస్కారాలను అందించడం సంప్రదాయంగా వస్తోంది. 2023 సంవత్సరానికిగాను రసాయన శాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలను ఈ నోబెల్ వరించింది. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం ఈ విషయం ప్రకటించింది. క్వాంటం చుక్కల ఆవిష్కరణ, సంశ్లేషణకు గాను మౌంగి జి. బావెండి, లూయిస్ ఇ. బ్రస్, అలెక్సీ ఐ. ఎకిమోవ్‌లకు నోబెల్ ప్రైజ్ బహుకరించింది. క్వాంటమ్ డాట్స్ అనేవి చాలా సూక్ష్మమైన నానోపార్టికల్స్. నానోటెక్నాలజీలో ఈ క్వాంటమ్ డాట్స్‌ను ప్రస్తుతం టెలివిజన్‌లు, ఎల్ఈడీ దీపాలతో పాటు అనేక పరికరాల్లో ఉపయోగిస్తున్నాము. అంతేకాకుండా ఇవి కణితి కణజాలాన్ని తొలగించినపుడు సర్జన్‌లకు కూడా ఇవి మార్గనిర్దేశర చేయగలవు. విభిన్న రంగాల్లోని ప్రతిభావంతులకు నోబెల్ అవార్డులను ప్రకటించే పక్రియ సోమవారం ప్రారంభం కాగా మొదట వైద్య రంగంలోని అవార్డు గ్రహీతలను ప్రకటించింది కమిటీ. నిన్న భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపికైన శాస్త్రవేత్తలు పేర్లను ప్రకటించారు. కాగా నేడు రసాయన శాస్త్రంలో ఈ ఏడాది ముగ్గురు శాస్త్రవేత్తలకు సంయుక్తంగా ఈ అవార్డును ప్రకటించడం విశేషం.

నోబెల్ బహుమతుల విజేతలను ప్రకటించే క్రమంలో ఇప్పటికే వైద్య, భౌతిక రంగంలోని అవార్డు గ్రహీతలను ప్రకటించిన కమిటీ బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతి రంగాల్లో బహుమతుల విజేతలను ప్రకటించనుంది. చివరిగా ఈ నెల 9న అర్థశాస్త్రంలో విజేతను ప్రకటించనుంది జ్యూరీ. నోబెల్ విజేతలకు డిసెంబర్ 10న బహుమతులను ప్రదానం చేస్తారు. గత ఏడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి ఆ బహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.



# చంద్రబాబు రిమాండ్ పొడిగింపు

విజయవాడ:( విభారె) స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన తెదేపా అధినేత చంద్రబాబు రిమాండ్‌ను ఏసీబీ కోర్టు పొడిగించింది. అక్టోబరు 19 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబుకు రెండో దఫా విధించిన రిమాండ్ గడువు గురువారంతో ముగిసింది. ఈ నేపథ్యంలో జైలు అధికారులు చంద్రబాబును వర్చువల్‌గా జడ్జి ఎదుటహాజరుపరిచారు. మరోవైపు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగించాలంటూ ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో దాఖలు చేసింది. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు జ్యుడిషియల్ రిమాం డ్‌ను రెండు వారాల పాటు పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు ఇదే కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. శుక్రవారం మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు వింటామని ఏసీబీ కోర్టు వెల్లడించింది. ఈ రెండు పిటిషన్లపై రెండురోజులపాటుసుదీర్ఘంగావాదనలుకొనసాగాయి. చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరపున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు.

## ఆసియా క్రీడల్లో స్వర్ణం సాధించిన క్రీడాకారులకు సీఎం జగన్ అభినందనలు



అమరావతి:( విభారె) ఏషియన్ గేమ్స్‌లో బంగారు పథకం సాధించిన క్రీడాకారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఆర్చరీ విభాగంలో స్వర్ణం సాధించిన వీజే.సురేఖ, పరిణీత్, అదితిగోపీచంద్ స్వామిలకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. విజయవాడకు చెందిన సురేఖ సాధించిన విజయంపై రాష్ట్రమంతా గర్వపడుతోందన్న సీఎం.. తెలుగు జెండా రెపరెపలాడుతోందంటూ ట్వీట్ చేశారు. ఆసియా క్రీడలు-2023లో ఆర్చరీ కాంపౌండ్ వుమెన్స్ టీమ్ విభాగంలో భారత్ అదరగొట్టింది. చైనాలోని హెంగ్జూ వేదికగా గురువారం నాటి ఫైనల్లో చైనీస్ తైపీని ఓడించి స్వర్ణం గెలిచింది. బంగారు తల్లులు వెన్నం జ్యోతి సురేఖ, అదితి స్వామి, పర్ణీత్ కౌర్ ఈ మేరకు దేశానికి మరో పసిడి పతకం అందించారు.

## అసెంబ్లీ ఎన్నికల వేళ..
# అబ్జర్వర్లతో ఎన్నికల సంఘం కీలక భేటీ




దిల్లీ: ( విభారె) ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తోన్న వేళ.. ఎన్నికల సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం ముమ్మర కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. చివరకు ఎన్నికల అబ్జర్వర్లతో కీలక భేటీకి సిద్ధమైంది. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన తుది వ్యూహాన్ని ఖరారు చేసేందుకు శుక్రవారం (అక్టోబర్ 6న) దిల్లీలో సమావేశం కానుంది. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని సమర్థంగా అమలు చేయడంతోపాటు క్షేత్రస్థాయిలో ఎన్నికల నిర్వహణపై ధనం, కండ బలం ప్రభావాన్ని తగ్గించేందుకు అవసరమైన వ్యూహాన్ని కేంద్ర ఎన్నికల సంఘం అమలు చేయనుంది. ఇందుకోసం పోలీసులు, వ్యయాల, సాధారణ విభాగాలకు సంబంధించిన పరిశీలకులతో శుక్రవారం మొత్తం సమీక్ష జరిపి.. తుది ప్రణాళిక ఖరారు చేయనుంది. అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాజస్థాన్, మిజోరం, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు తెలంగాణలో పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం బృందం.. క్షేత్రస్థాయి పరిస్థితులపై ఇప్పటికే సమీక్షలు జరిపింది. ఎన్నికల సన్నద్ధతపై అధికారులకు అవసరమైన సూచనలు చేసింది. ఈ క్రమంలోనే వివిధ విభాగాల ఎన్నికల పరిశీలకులతో శుక్రవారం కీలక సమావేశం జరపనునంది. మిజోరం అసెంబ్లీకి గడువు ఈ డిసెంబర్ 17తో ముగుస్తుంది. కాగా తెలంగాణ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌ల అసెంబ్లీల కాలపరిమితి వచ్చే ఏడాది జనవరి వరకు ఉంది. దీంతో ఈ ఐదు రాష్ట్రాల్లో నవంబర్-డిసెంబర్ నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో భారాస, మధ్యప్రదేశ్‌లో భాజపా అధికారంలో ఉండగా.. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలో మాత్రం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఇక మిజోరంలో మిజో నేషనల్ ఫ్రంట్ అధికారంలో కొనసాగుతోంది. ఇదిలాఉంటే, అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధతపై వరుస సమీక్షలు ముగిసిన నేపథ్యంలో.. మరికొన్ని రోజుల్లోనే ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ ప్రకటించే అవకాశం ఉన్నట్లు కనిపిస్తోంది.

# జర్నలిజం దేశద్రోహం కాదు

## మీడియాపై దాడులను ఖండించండి
## పత్రికా స్వేచ్ఛను కాపాడండి



ఢిల్లీ అక్టోబర్ 5( విభారె) )ఢిల్లీ పోలీసులు పలువురు జర్నలిస్టులు స్టాండ్-అప్ కమెడియన్‌లు వ్యంగ్య రచయితలు శాస్త్రవేత్తలు సాంస్కృతిక చరిత్రకారులు మరియు వ్యాఖ్యాతల ఇళ్లపై దాడులు చేయడాన్ని వారిపై క్రూరమైన ఉపా చట్టం ద్వారా వివిధ సెక్షన్లు ప్రయోగించి ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేయడాన్ని ఆఫీసర్ల పెన్షనర్ల జాతీయ నేత వి. కృష్ణ మోహన్ ఖండించారు. ఇది మీడియాపై భావప్రకటనా స్వేచ్ఛపై ప్రాథమిక హక్కులపై హేయమైన దాడియని గత తొమ్మిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం బిబిసి న్యూస్ లాండ్రీ దైనిక్ భాస్కర్ భారత్ సమాచార్ ది కాశ్మీర్ వాలా ది వైర్ వంటి వివిధ మీడియా సంస్థలను అణచివేయడా నికి వేధించడానికి మరియు భయపెట్టడానికి దర్యాప్తు సంస్థలను ఉపయోగిస్తుందని ఇప్పుడు న్యూస్ క్లిక్ దానితో సంబంధం ఉన్న వారందరిపై దాడులు చేస్తోందని పేర్కొన్నారు. నిజాన్ని మాత్రమే ప్రజలకు చేరవేసే మీడియా సంస్థలు మరియు జర్నలిస్టులపై ఇంత పెద్ద ఎత్తున నిరంకుశ దాడి చేయడం ఆమోదయోగ్యం కాని విషయమని ఆయన అన్నారు. పాత్రికేయుల ఫోన్లు లాప్ టాప్ లను ఇష్టానుసారం స్వాధీనం చేసుకోకుండా నిలువరించేందుకు నిబంధనలను జర్నలిస్టుల విచారణకు సంబంధించి మార్గదర్శకాలను రూపొందించడంలో సహాయపడాలని భారత ప్రధాన న్యాయమూర్తికి విజ్ఞప్తి చేశారు. ప్రజల తరపున ఉద్యమిస్తున్న మీడియాను లక్ష్యంగా చేసుకుని వారిని హింసించటం మరియు అణిచివేసేందుకు చేస్తున్నటువంటి కుట్రకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య భావాలు కలిగిన దేశభక్తులందరూ ఐక్యంగా ఉద్యమించాలని వి. కృష్ణ మోహన్ పిలుపునిచ్చారు. వి. కృష్ణ మోహన్ నేషనల్ చైర్మన్ కేంద్ర ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఆర్గనైజేషన్స్ కాన్ఫెడరేషన్ (సీ.సీ.జీ.జీ.ఓ.ఓ) కార్యదర్శి ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసీయేషన్ (టాప్రా) నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ అసోసియేషన్స్ (ఎన్.సి.సి.పి.ఏ) అనుబంధం 9182189533, 9440668281

# బాబు కేసులతో మాకేం పని

**ప్రధానితో జగన్ ఎందుకు ప్రస్తావిస్తారు**
**రాష్ట్ర సమస్యలపైనే మా ప్రధాన దృష్టి**
**సిఎం జగన్ ఢిల్లీ పర్యటనపై సజ్జల**

అమరావతి,అక్టోబర్5 : తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకేసుల గురించి ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాల్సిన అవసరం సీఎం జగన్‌కు లేదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీ వెళ్లింది కేవలం ఎపికి సంబంధించిన వ్యవహారాల గురించే తప్ప రాజకీయాల గురించి కాదన్నారు. చంద్రబాబునాయుడు కేసుల గురించి సీఎం జగన్.. ప్రధాని నరేంద్రమోదీతో మాట్లాడాల్సిన అవసరం ఏముంటుందని సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ బలహీన పడిందని పవన్ చేసిన కామెంట్లను టీడీపీ నేతలు ఒప్పుకున్నారా? టీడీపీ పార్టీ బలహీన పడిందని పవన్ అన్నారు. టీడీపీని పవన్ టెకోవర్ చేస్తున్నారా చెప్పాలన్నారు. టీడీపీకి పవన్ ఎన్ని సీట్లు ఇస్తారో చెప్పాలి. కోర్టు ఆదేశాలతో చంద్రబాబు జైల్లో ఉన్నారు. రాష్ట్రానికి సంబంధించిన అంశాల గురించి జగన్ కేంద్రంతో మాట్లాడతారు. చంద్రబాబు మాజీ పీఎస్ శ్రీనివాస్ త్వరగా తిరిగి వస్తే కేసు తేలుతుంది. చంద్రబాబు శ్రీనివాస్‌ని తిరిగి రమ్మని చెప్పాలన్నారు. చంద్రబాబు కేసులో టెక్నికల్ అంశాలపైనే మాట్లాడుతున్నారు. చిన్న పిల్లలతో సీఎం జగన్మోహన్‌రెడ్డిని, వైఎస్సార్‌ను తిట్టిస్తున్నారు. క్రిష్ణ ట్రిబ్యునల్ సమీక్ష అంశం వచ్చిందే నిన్న. టీడీపీ నేతలు కృష్ణా జలాల అంశాన్ని తిరగతోడటం సరికాదు. కేంద్ర నిర్ణయంపై టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్, అధికారులు సమీక్ష చేస్తారని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు.

# జగన్ చేసిన పాపాలు.. రాయలసీమకు శాపాలు: లోకేశ

అమరావతి:( విభారె) ఏపీ సీఎం జగన్ చేసిన పాపాలు రాయలసీమ ప్రాంతానికి శాపాలుగా మారుతున్నా యని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మండిపడ్డారు. జగన్ చేసిన నేరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రయో జనాలకు ఉరివేస్తు న్నా యన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విటర్‌లో) పోస్టు చేశారు. అక్రమా స్తుల కేసుల మాఫీ కోసం ప్రత్యేక హోదా వదుల ుకున్నారని, రుషికొండకు గుండు కొట్టిన కేసు నుంచి తప్పించుకునేందుకు విశాఖ రైల్వేజోన్‌కి నీళ్లొదిలారని విమర్శిం చారు."బాబాయ్‌ని చంపించిన కేసులో తమ్ముడిని రక్షించు కునేందుకు ఏకంగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేశారు. రాయలసీమ బిడ్డనంటూ క్యాన్సర్ గడ్డలా పీడిస్తున్నారు. జగన్ సర్కారు దారుణ వైఫల్యం వల్లే కృష్ణా జలాల కేటాయింపులో పునఃసమీక్ష జరుగుతోంది. ప్రజలారా జగన్‌కి ఇచ్చిన ఒక్క ఛాన్స్‌తో ఏమేం కోల్పోయారో గుర్తించండి. రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలు తీర్చే కృష్ణా జలాల్లో న్యాయబద్ధమైన వాటా కోల్పోతే సీమ ఎడారిగా మారే ప్రమాదం ఉంది" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.



# సంపాదకీయం

శుక్రవారం, 06-10-2023

## అక్కరకు రానున్న యుద్ధతంత్రాలు

యుద్ధం చేయాలంటే బలగం ఉంటే సరిపోదు. సరైన వ్యూహం ఉండాలి. శత్రువుని ఎలా కొట్టాలి..? ఎలా పడగొట్టాలి..? అనే క్లారిటీ ఉండాలి. ఇలాంటి స్ట్రాటెజీలు లేనప్పుడు ఎంత బలమున్నా వృథానే. భారత్ ఇప్పుడీ వ్యూహాలపైనే దృష్టి పెట్టింది. ఇప్పటికే రక్షణ రంగంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చింది. అటు చైనా, ఇటు పాకిస్థాన్‌కి ఎప్పటికప్పుడు దీటుగా బదులు చెబుతోంది. అయితే...యుద్ధ వ్యూహాల కోసం చరిత్ర పుస్తకాలు తిరగేస్తోంది. భారత సంస్కృతితో ముడి పడి, ఈ దేశానికి మాత్రమే సొంతమైన అరుదైన యుద్ధ రీతులు, వ్యూహాలను రిఫర్ చేయనుంది. దీంతో పాటు దౌత్య విధానాన్నీ పరిశీలించనుంది. ఈ ప్రాజెక్ట్‌కి "ప్రాజెక్ట్ ఉద్దవ్" అనే పేరు పెట్టింది. ఇందుకోసం రక్షణ రంగానికి చెందిన సహకారం తీసుకోనుంది. ఈ క్రమంలోనే...అక్టోబర్ 21,22వ తేదీల్లో జూఎ మిలిటరీ హెరిటేజ్ ఫెస్టివల్‌ని నిర్వహించనుంది. దేశ భద్రత విషయంలో భారత వ్యూహాలు, మిలిటరీ సామర్థ్యాలు, భద్రతా బలగాల నవీకరణతో పాటు ఆత్మనిర్భర భారత్ గురించి ఈ ఫెస్టివల్‌లో చర్చించనున్నారు. ఈ విషయాన్ని ఇండియన్ ఆర్మీ కూడా ధ్రువీకరించింది.భారత్‌కి మాత్రమే సొంతమైన, ఈ సంస్కృతితో ముడిపడిన అరుదైన యుద్ధ రీతులు, వ్యూహాలను పరిశీలించడమే ఈ ప్రాజెక్ట్ ఉద్భవ్ లక్ష్యం. ఇందుకోసం చరిత్రలో యుద్ధాల గురించి రాసిన పుస్తకాలను, ఆయా రాజ్యాలు అనుసరించిన రీతుల్ని గమనిస్తాం. వీటిపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేస్తాం. వీటితో పాటు కౌటిల్యుడు చెప్పిన యుద్ధ తంత్రాన్నీ పరిశీలిస్తాం"ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ కోసం ప్రత్యేకంగా ఓ ప్యానెల్‌ని కూడా ఏర్పాటు చేసింది భారత ప్రభుత్వం. సెప్టెంబర్ 29న భేటీ కూడా అయింది. ఇప్పుడున్న యుద్ధ వ్యూహాలను ఎలా సంస్కరించాలో చర్చించారు. చరిత్రలో ఆయా రాజ్యాల్లోని యుద్ధ కళలు, రీతులను పరిశీలిస్తూనే ఇప్పటి కాలానికి తగ్గట్టుగా వాటిని ఎలా అప్లై చేసుకోవచ్చో అధ్యయనం చేయనున్నారు. రాజ్యాలు తమ సైన్యాలను ఎలా పవర్‌ఫుల్‌గా మార్చుకున్నాయి..? కాలం గడిచే కొద్ది ఎలాంటి సంస్కరణలు జరిగాయి..? తమ నేలను ఎలా కాపాడుకున్నాయి..? అనే అంశాలపైనే ఎక్కువగా ఫోకస్ చేయనుంది ఈ ప్రాజెక్ట్ ఉద్భవ్. కేవలం వ్యూహాలను అధ్యయనం చేయడమే కాదు. అందుకు సంబంధించిన "పదాలపైనా" దృష్టి పెట్టనుంది. భారత్‌కి మాత్రమే సొంతమైన ఫిలాసఫీనీ పరిశీలించనున్నారు. నిజానికి...ఈ ప్రక్రియ 2021 నుంచే మొదలైంది. చరిత్ర పుస్తకాల నుంచి 75 సిద్ధాంతాలను సేకరించి ఓ బుక్ కూడా పబ్లిష్ చేశారు. ఇండియన్ ఆర్మీలోని అన్ని ర్యాంకులకు చెందిన అధికారులు ఈ పుస్తకాన్ని చదవాలని ఆదేశించారు. దీన్ని ఇంగ్లీష్‌లోకి ట్రాన్స్‌లేట్ చేసి అందరికీ అందించారు. అయితే..ఇటీవల ప్యానెల్ మీటింగ్‌లో కీలక ప్రతిపాదనలు తీసుకొచ్చారు. 4వ శతాబ్దం, 8వ శతాబ్దాల్లో కౌటిల్యుడు, కమందక, కురల్ లాంటి రాజ నీతిజ్ఞులు చెప్పిన యుద్ధ తంత్రాలనూ ఓ సారి పరిశీలించాలన్న చర్చ జరిగింది. వీటినే ఆధునిక యుద్ధ రంగానికి ఆపాదించుకుంటే బాగుంటుందన్న అభిప్రాయాలూ వ్యక్తమయ్యాయిప్రాజెక్ట్ ఉద్భవ్ అనేది స్టేట్‌క్రాఫ్ట్, వార్‌క్రాఫ్ట్, దౌత్యం మరియు గొప్ప వ్యూహం యొక్క పురాతన భారతీయ గ్రంథాల నుండి ఉద్భవించిన స్టేట్‌క్రాఫ్ట్ మరియు వ్యూహాత్మక ఆలోచనల యొక్క లోతైన ఇండిక్ వారసత్వాన్ని తిరిగి కనుగొనడానికి భారత సైన్యం చేపట్టిన చొరవ అని ఆర్మీ అధికారులు ఇక్కడ తెలిపారు.ఈ ప్రాజెక్ట్ స్టేట్‌క్రాఫ్ట్ వ్యూహాత్మక ఆలోచనల రంగాలలో భారతదేశం యొక్క గొప్ప చారిత్రక కథనాలను అన్వేషించడానికి ప్రయత్నిస్తుం ది. ఇది స్వదేశీ సైనిక వ్యవస్థలు, చారిత్రక గ్రంథాలు, ప్రాంతీయ గ్రంథాలు మరియు రాజ్యాలు, నేపథ్య అధ్యయనాలు మరియు క్లిష్టమైన కౌటిల్య అధ్యయనాలతో సహా విస్తృత స్పెక్ట్రమ్‌పై దృష్టి పెడుతుంది.రాజ్యాధికారం, వ్యూహం, దౌత్యం మరియు యుద్ధంలో భారతదేశం యొక్క పురాతన జ్ఞానాన్ని భారత సైన్యం గుర్తించిందనడానికి ఈ మార్గదర్శక చొరవ సాక్ష్యంగా నిలుస్తుంది.దాని ప్రధాన భాగంలో, ప్రాజెక్ట్ ఉద్భవ్ చారిత్రక మరియు సమకాలీనానికి వారధిగా ప్రయత్నిస్తుంది.స్వదేశీ సైనిక వ్యవస్థల లోతైన లోతులను, వాటి పరిణామాన్ని, యుగాలుగా సాగిపోతున్న వ్యూహాలను, సహస్రాబ్దాలుగా భూమిని పరిపాలిస్తున్న వ్యూహాత్మక ఆలోచనా విధానాలను అర్థం చేసుకోవడమే లక్ష్యం అని వారు చెప్పారు.

## నిజాయితీకి మారుపేరు ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపో..

### – మర్చిపోయిన బ్యాగును ప్రయాణికునికి అందజేసిన డ్రైవర్ కే.ఎస్ వాసు.



ఎమ్మిగనూరు అక్టోబర్ 5 విభారె న్యూస్.4వ తేదీ బుధవారం నాడు 5 గంటల బళ్లారి సర్వీసు చేస్తుండగా సి. బెలగల్ కు చెందిన కే. రామాంజనేయులు తన బ్యాగును బస్సులోనే మర్చిపోయాడు. బస్సు దిగిన తర్వాత చూసుకుంటే తన బ్యాగు కనపడలేదు. వెంటనే ఏపీఎస్‌ఆర్టీసీ డిపో మేనేజర్ బి అమర్నాథ్ కి తెలపడంతో డిఎం ఆ బస్సు డ్రైవర్ను అప్రమత్తం చేయడంతో ఆ బ్యాగును కె ఎస్ వాసులు హ్యాండ్ ఓవర్ చేసుకొని తదుపరి డిపో క్లర్క్ కి అందజేశారు. అందులో 32 వేల రూపాయల నగదు బ్యాంక్ ఐడెంటిటీ కార్డు ఇతర వస్తువులను గురువారం నాడు డిపో మేనేజర్ చేతుల మీదుగా పంపాపతి సూపరింటెండెంట్ పర్సనల్ కుమార్ డిపో అకౌంటెంట్ నాగరాజు డిపో అసిస్టెంట్ మేనేజరు ల సమక్షంలో రామాంజనేయులు కి అప్పజెప్పారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ని, డ్రైవర్ కేఎస్ వాసు ని రామాంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ నేను ఎమ్మిగనూరు డిపోకు వచ్చినప్పట్నుంచి ఒక కండక్టర్ సెల్ ఫోను,ఇంకొక డ్రైవరు లాప్టాప్ ను, ఇటీవలే ఏపీఎస్‌ఆర్టీసీ ఎమ్మిగనూరు డిపో నుండి అందజేశామని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మిగనూరు డిపో లోని సిబ్బందిని అభినందించారు.అలాగే మన డిపో నుండి ప్రతి పౌర్ణమి కి స్పెషల్ బస్సు అక్టోబర్ నెలలో 27వ తేదీన, నవంబర్ నెలలో 25వ తేదీన, డిసెంబర్ నెలలో 25వ తేదీన సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సు ఉంటుందని, పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఇదియే కాక అద్దే ప్రాతిపదికన "శబరిమలై" వెళ్ళుటకు బస్సులను ఎమ్మిగనూరు డిపో నుండి ఇస్తామని ఆసక్తి కలిగిన వారు భక్తులు బస్సులను ముందుగానే రిజర్వు చేయించుకుని ఎమ్మిగనూరు డిపో అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఇప్పటివరకు ప్రతి పౌర్ణమి కి అరుణాచలం కు వెళ్లి డిపో అభివృద్ధికి తోడ్పడిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ నాగరాజు,డిపోలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పంపయ్య, సూపరింటెండెంట్ పర్సనల్ పంపాపతి అకౌంటెంట్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్ టీయూసీని బలోపేతం చేయండి

### – కార్యకర్తలకు పిలుపునిచ్చిన జిల్లా అధ్యక్షుడు బతుకన్న.




కర్నూలు అక్టోబర్ 05 విభారె న్యూస్.అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టీయూసీని బలోపేతం చేయడానికి ఈరోజు జిల్లాలో అనేకమందిని ఐఎన్టీయూసిలో కర్నూల్, నంద్యాల జిల్లాలలో ఐఎన్టీయూసీని బలపరుస్తూ అనేక మందిని పార్టీలో చేర్చుకుంటూ కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి ఉంది. ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు మాజీ మంత్రివర్యులు జి సంజీవరెడ్డి గారి ఆదేశాల మేరకు ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న గారు జిల్లా సెక్రెటరీగా బొగ్గుల పరమేష్ గారిని, జిల్లా ఉపాధ్యక్షుడిగా బొగ్గుల జోసెఫ్ గారిని పెద్దకడబూరు మండల ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడిగా నియామక పత్రాలు గురువారం ఐఎన్టీయూసీ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్ సి బజారన్నగారు ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి కే ఆనందం గారు ఐఎన్టియుసి సెక్రెటరీ మహేష్ గారు ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు జేమ్స్ గారు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు గారు నాగరాజు గారు హాజరైనారు. బతుకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని బలపరిచి వచ్చే 2024 ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలవాలని కోరినారు. బజారన్న మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపడాలంటే ఐ ఎన్ టి యు సి యూనియన్ లాంటి పెద్ద సంఘాలు పార్టీకి అండగా ఉంటుందని ఆయన కొనియాడారు. ఆనందం మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మంచి రోజులు వస్తున్నాయని తెలియజేశారు. మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ అని కొనియాడారు. నరసింహులు, నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని ఐఎన్టీయూసిని బలపరచడానికి మేమందరము ఐ ఎన్ టి సి లో చేరామని జిల్లాలో ఐఎన్టియుసిని బలపరచడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## జగనన్న కాలని నీ పరిశీలించిన జిల్లా కలెక్టర్



కర్నూలు అక్టోబర్ 5 విభారె న్యూస్.ఈ నెల 2 వ వారంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయిన జగనన్న ఇళ్ళ కాలనీలను వర్చువల్ గా ప్రారంభించనున్న నేపథ్యంలో ఓర్వకల్లు జగనన్న ఇళ్ళ కాలనీ ని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి.సృజన పరిశీలించారు. ఇంటింటికీ విద్యుత్, నీటి సౌకర్యం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే సోక్ పిట్ లను నిర్మించాలని సూచించారు. ఆర్చ్ కు రంగులు వేయాలని, కాలనీని అందంగా తీర్చి దిద్దాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట హౌసింగ్ వీడీ సిద్దలింగమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగరాజు, ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఉమాపతి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఓర్వకల్ ఎం పి డి ఓ శివనాగ ప్రసాద్ , ఓర్వకల్లు తహసీల్దార్ శివప్రసాద్ రెడ్డి , జడ్పిటిసి రంగనాథ్ గౌడ్ , వార్డు మెంబర్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారత జట్టు ప్రపంచ కప్ గెలవాలి

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 04 విభారె న్యూస్ :- భారత జట్టు ప్రపంచ కప్ గెలవాలని, విజయ పరంపర కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు పట్టణ సీఐ రమేష్ బాబు అన్నారు. గురువారం ఆర్ఆర్ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు డాక్టర్ ఏవి రామసుబ్రహ్మణ్యం, వినోద్, వంశి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ రమేష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం సిఐ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరంలో జరిగే ప్రపంచ క్రికెట్ కప్ లో భారత జట్టు కప్ గెలవాలని విజయ పరంపర కొనసాగించాలని తాము కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామ్ గోపాల్ రెడ్డి, న్యాయవాది సుబ్బారెడ్డి, ఇన్నర్ వీల్ మాజీ అధ్యక్షులుకృష్ణవేణి ప్రియ, రోటరీ మాజీ అధ్యక్షులు హరీష్ బాబు, శబరిష్ సత్యం, పిఈటి ప్రభాకర్, ప్రధానోపాధ్యాయులు రాఘవయ్య, అమీర్ భాష పాల్గొన్నారు.



## అనఘాష్టమి సందర్భంగా దత్తాత్రేయ స్వామికి విశేష పూజలు.



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05విభారె న్యూస్.శుక్రవారం రోజు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయం నందు అష్టమి సందర్భంగా శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి అనఘాష్టమి వ్రతం నిర్వహించబడును ఈ వ్రతం చేసుకోవడం వల్ల గురు బలం పెరుగుతుంది ఉద్యోగము ,వివాహము లో ఆటంకాలు తొలుగుతాయి,విద్య బుద్ధులు కలుగుతాయి, వైవాహిక జీవితంలో సమస్యలు తొలగిపోవడానికి,సకల కష్టాల నుండి విముక్తి పొంది స్వామి వారి అనుగ్రహం కలుగుతుంది. అలాగే శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి దత్త ఫలం భక్తాదులు కట్టుకొని స్వామివారి సంపూర్ణ అనుగ్రహమును పొందగలరని కోరుకుంటున్నాము.అనఘాష్టమి వ్రతం ప్రధానముగా -1116/-సామూహికంగా -300/-సంకల్పం -116/-దత్త హోమంప్రధానంగా:3500/- హోమ సంకల్పం:116/- వివరములకు సంప్రదించగలరు.9440533770దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబరు.8896123777.

## మాజీ సీఎం చంద్రబాబు నాయుడు బయటకు రావాలని 101 టెంకాయలతో టిడిపి కార్యకర్తలు జనసేన కార్యకర్తలు పూజలు చేశారు



గోనెగండ్ల మండలంఅక్టోబర్ 05 : విభారే న్యూస్ ప్రతినిధి :-తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టును నీరసిస్తూ గోనెగండ్ల మండలం కేంద్రం అయిన శ్రీ చింతలముని నల్లారెడ్డి స్వామి ఆలయంలో దశమి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు గారు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలను నిర్వహించామన్నారు. జనసేన, టిడిపి కార్యకర్తలతో కలసి 101 టెంకాయలు కొట్టారు.


## జనసేన జిల్లా పార్టీ ఇంచార్జ్ ని కలిసిన ఆళ్లగడ్డ జనసేన నాయకులు



జిల్లా జనసేన నాయకులను కలిసిన ఆళ్లగడ్డ నాయకులు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 05 విభారె న్యూస్ :- కర్నూలు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జ్ చింత సురేష్ బాబును జనసేన అళ్లగడ్డ నియోజకవర్గ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అళ్లగడ్డ నియోజకవర్గ స్థాయి లో గల సమస్యల పై అలాగే మండల, నియోజకవర్గ ఇంచార్జి ల నియామకం వంటి వాటి పై పార్టీ అధినాయకత్వం దృష్టి కి తీసుకొని వెళ్ళవలసినది గా కోరడం జరిగిందన్నారు. జనసేన టిడిపి పొత్తులో భాగంగా టిడిపి తో కలిసి ముందుకు సాగాలని, జనసేన పార్టీ బలపితంపై చర్చించడనీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన నాయకులుమాబు, హుస్సేన్, బావికాడి గుర్రప్ప, దూదేకుల బాబు, డేవిడ్, మైలేరు శ్రీరాములు, సజ్జల నాగేంద్ర, చలివెందుల రాజారామ్, బుడ్డశెట్టి అంజి, వరద జగదీష్, అబ్దుల్లా, గంగవరం సాయి జనసేన నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు


# బీజేపీకి దూరం...



## క్లారిటీ ఇచ్చిన పవన్

విజయవాడ, అక్టోబరు 5, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికలకు పరస్పర సహకారం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ఇబ్బందిగా ఉన్నా భాగస్వామ్య కూటమి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చి టీడీపీకి మద్దతు ఇవ్వడం తప్పలేదన్నారు పవన్ కల్యాణ్. టీడీపీ అనుభవం, జనసేన పోరాట పటిమ జగన్ ను పాతాళానికి తొక్కేయవచ్చని స్పష్టం చేశారు. టీడీపీ బలహీనమైన పరిస్థితుల్లో ఉన్నపుడు, మీ పార్టీ అనుభవం రాష్ట్రానికి అవసరమని తాను మద్దతు తెలిపినట్లు వెల్లడించారు. అయితే పవన్ పొరపాటున ఈ వ్యాఖ్యలు చేశారా, లేక ఎన్డీఏ నుంచి తప్పుకోనున్నట్లు సంకేతాలు ఇచ్చారా అనే చర్చ మొదలైంది. ఏపీలో ఏం జరుగుతుందో ప్రధానికి తెలియదా అని అన్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ప్రధానికి తెలిసిన వ్యక్తిని ఇంత ఇబ్బంది పెడితే సామాన్యుడి పరిస్థితి ఏంటి ? ప్రశ్నించారు. తాను ఎప్పుడు ప్రధానికి కంప్లయింట్ చేయలేదన్నారు. కేసులకు భయపడే వాడినైతే రాజకీయాల్లోకి రానన్నారు. వాలంటీర్లపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునేది లేదన్న పవన్, నాపై కేసులు పెట్టుకోవచ్చని, ఎక్కడికైనా వస్తానని స్పష్టం చేశారు. తాను ప్రజారాజ్యం యువ విభాగానికి అధ్యక్షుడిగా ఉన్నపుడు, జగన్ రాజకీయాల్లోనే లేడని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డితోనే గొడవ పెట్టుకున్నానన్న పవన్, ఎవరికి భయపడనని స్పష్టం చేశారు. జగన్‌ది రూపాయి పావలా ప్రభుత్వమన్నారు జనసేనాని పవన్ కల్యాణ్. వచ్చే ఎన్నికల తర్వాత జనసేన-టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఓట్లు వేయించుకునేందుకే, వైసీపీ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. నిధుల మళ్లింపులో రాష్ట్రానిదే అగ్రస్థానమని కేంద్రం చెప్పిందన్నారు. ఆంధ్రప్రదేశ్ బాగుండాలంటే కులాలను దాటి రాజకీయాలు ఉండాలన్నారు పవనల్ కల్యాణ్. బీసీలను బీసీల చేత, కమ్మ వారిని కమ్మ వారి చేత తిట్టిస్తారని అన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీలకుండా జనసేన, టీడీపీ కలిసి పోటీ చేస్తాయని ప్రకటించారు. రాష్ట్ర యువత కూడా కులాలకు అతీతంగా ఆలోచించాలన్న ఆయన, మన మధ్య ఉన్న విభేదాలు పాలసీల వరకే పరిమితం చేసుకోవాలని, రాష్ట్ర ప్రయోజనాలు వచ్చేసరికి మనమంతా ఒక్కటి కావాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేతలను ఆయా కులాల వారితో తిట్టించడం జగన్ నైజమన్న పవన్ కల్యాణ్, జగన్‌కు ఒంట్లో పావలా దమ్ము లేదన్నారు. సోనియా గాంధీ చూస్తారని భయపడి చాటుగా ప్లకార్డు పట్టుకున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు పవన్ కల్యాణ్. కొత్త పాస్ బుక్ కు 10వేలు, రొయ్యల చెరువు ట్రాన్స్ ఫార్మర్ వేయించుకోవాలంటే 2లక్షలు లంచం వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. అది కూడా ఇష్టమొచ్చిన కంపెనీ ట్రాన్స్ ఫార్మర్ వేయించుకుంటే ఒప్పుకోరని అన్నారు. తీర ప్రాంతాలను దోచేశారన్న పవన్ కల్యాణ్, ఇసుక దిబ్బలను తవ్వేశారని ఆరోపించారు. మడ అడవులను ధ్వంసం చేసి, అక్రమంగా రొయ్యల చెరువులు పెట్టుకున్నారని విమర్శించారు. మడ అడవులపై గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళ్లి పోరాటం చేస్తున్న జనసైనికులపై పవన్ కల్యాణ్ ప్రశంసలు కురిపించారు. జగనన్న ఏపీ బంగారు భవిష్యత్తు కాదని, ఆయనో విపత్తు అని విమర్శించారు పవన్ కల్యాణ్. 28 లక్షల ఇళు కడతామని చెప్పి, 3 లక్షల ఇళ్లే కట్టారని తెలిపారు. ఇళ్ల పేరుతో రూ.4 వేల కోట్లు దోచేశారని నివేదికలే చెబుతున్నాయని పవన్ అన్నారు. కొనకళ్ల నారాయణపై దాడి, తనకు చాలా ఆవేదన కలిగించిందన్నారు. ప్రజలను కులాలుగా విడదీసి నేను రాజకీయాలు చేయనన్న పవన్, కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలందరినీ చూస్తానన్నారు. ఏపీ ప్రజలు గర్వంగా తలెత్తుకుని బతకాలనేదే తన ఆశయమని ప్రకటించారు. కేంద్రం నుంచి వచ్చిన జాతీయ ఉపాధి హామీ పథకం నిధులను వైసీపీ నేతలు సగానికి సగం దోచుకున్నారని జనసేనాని పవన్ కల్యాణ్ ఆరోపించారు. జనసైనికులు మట్టి తవ్వకాలు అడ్డుకుంటే హత్యాయత్నం కేసులు పెట్టారని విమర్శించారు. ఎదురు తిరిగి మాట్లాడితే దేశద్రోహం కేసులు పెట్టిందని మండిపడ్డారు.

# కమలానికి ఒంటరి పోరు తప్పదా...



విజయవాడ, అక్టోబరు 5,ఏపీ బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో పొత్తులపై ప్రకటన వస్తుందని ఎవరూ ఊహించరు, ఊహించలేదు కూడా. కాకపోతే, ఓ చిన్న ఆశ. కేంద్ర బీజేపీ నుంచి ఏవైనా ఆదేశాలు వచ్చాయోమో, ఫలానా లీక్ ఇవ్వండని చెప్పారేమోననిఓ చిన్న ఆశ. ఎన్డీయేతో పొత్తులోఉంటూనే..తమతో చర్చించకుండానే టీడీపీతో పొత్తు పెట్టుకుంటున్నట్లు పవన్ కల్యాణ్ ప్రకటన చేయడమే ఏపీ బీజేపీకి పెద్ద షాక్. నిజానికి, ఈపాటికి ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సింది. కాని, పొత్తుల వ్యవహారం అధిష్టానం చూసుకుంటు ందంటూ ఓ ప్రకటన చేసి.. ఎప్పటికప్పుడు ఈ వ్యవహారం నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తోంది బీజేపీ. మరోవైపు.. క్షేత్రస్థాయిలో టీడీపీ-జనసేన రెండూ కలిసి వెళు న్నాయి. టీడీపీ మీటింగ్ అయినా, జనసేన కార్యక్రమం అయినా రెండు పార్టీల జెండాలూ, కార్యకర్తలు కనిపిస్తున్నారు. ఎటొచ్చీ బీజేపీ జెండానే కనిపించడం లేదు. ఇదే కంటిన్యూ అయితే గనక.. ఏ ప్రయోజనం కోరి ఏపీలో జనసేనను కలుపుకొని వెళు న్నామో అది నెరవేరడం కష్టమని ఏపీ బీజేపీలోని కొందరు నేతలు పరోక్షంగా కామెంట్స్ చేస్తున్నారు. అయినా సరే.. పొత్తులపై రాష్ట్ర బీజేపీ హైకమాండ్‌పై ఒత్తిడి తీసుకురావడం లేదు. కనీసం పొత్తు లేదని చెప్పినా ఎవరి దారి వారు చూసుకోవచ్చు కదా అనే అభిప్రాయం కూడా వినిపిస్తోంది.కాని, కోర్ కమిటీ సమావేశం తరువాత ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి మాట్లాడిన మాటలు వింటే.. పొత్తులపై హైకమాండ్ నుంచి ఎలాంటి ఆదేశాలు రాలేదని స్పష్టంగా అర్థమైంది. కనీసం టీడీపీ-జనసేన పొత్తుపై రాష్ట్ర బీజేపీ ఏమనుకుంటుందో కూడా బయటపడనివ్వలేదు పురంధేశ్వరి. పవన్ కల్యాణ్ అభిప్రాయాలను హైకమాండ్‌కు చెబుతామని, తమ నిర్ణయం ఏంటన్నది కేంద్ర బీజేపీ పెద్దల నుంచే వస్తుందని చెప్పారు తప్ప.. రాష్ట్రం తరఫున పొత్తుపై ఏమనుకుంటున్నామో చెప్పలేదు. మొత్తానికి కోర్ కమిటీ సమావేశాన్ని అలా ముగించారు. మరోవైపు పవన్ కల్యాణ్ పొత్తులపై చాలా దూరం వెళ్లిపోయారు. ఇకపై బీజేపీ గురించి ఎదురుచూసే పరిస్థితి ఉండబోదనే క్లియర్ కట్ మెసేజ్ ఇచ్చారు జనసేనాని. 2024 ఎన్నికల తరువాత ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడేది టీడీపీ-జనసేన ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు. అంటే.. బీజేపీ కలిసిరాకపోయినా వచ్చే ఎన్నికల్లో గెలుస్తున్నామని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు.పవన్ కల్యాణ్ గత వ్యాఖ్యలకు మొన్నటి వ్యాఖ్యలకు చాలా స్పష్టమైన తేడా కనిపించి ంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే.. రానున్న రోజుల్లో పవన్ నోటి నుంచి బీజేపీ ప్రస్తావన రాకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాని, ఇప్పట్లో ఈ విషయం తేల్చేలా కనిపించడం లేదు. దాదాపుగా ఎన్నికల ముందే బీజేపీ తన నిర్ణయం చెప్పేలా కనిపిస్తోంది. లేదంటే, చంద్రబాబు కేసుల విషయంలో ఏదైనా పాజిటివ్ వార్త వచ్చి, మళ్లీ ఆపార్టీ యాక్టివిటీ పెరిగితే తప్ప ఈ విషయంపై కదలిక రాకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే, పొత్తులపై మీ అభిప్రాయం ఏంటని పవన్ అడగడం మానేసినట్టే. వస్తే సంతోషం అనే మాట ఆల్రడీ పవన్ నుంచి వచ్చేసింది. ప్రజలు కోరు కున్న పొత్తుఅనికూడాతేల్చేశారు. ఒంటరిగా ఎన్నికలకు వెళ్లినా సీట్లు వస్తాయని, అదే టీడీపీతో పొత్తుతో వెళ్తే కచ్చితంగా అధికారంలోకి వస్తామని సూటిగా చెప్పేశారు. సో, ఇక తేల్చుకోవాల్సి ంది ఏపీ బీజేపీనే.

## భూమా చంద్రశేఖర్ రెడ్డి కుటుంబానికి

# రూ.లక్ష ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న గణేశ్ ఉత్సవ కేంద్ర సమితి సభ్యులు

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 05 న్యూస్ :- ఆళ్లగడ్డ పట్టణంలో సెప్టెంబర్ 22 శుక్రవారం గణేష్ నిమజ్జన వేడుకల్లో భూమా చంద్రశేఖర్ రెడ్డి అనే యువకుడు నిమజ్జనం చేసే క్రమంలో అదుపుతప్పి వకులా నదిలో పడి మృతి చెందడం జరిగింది. దీంతో మృతుని కుటుంబాన్ని ఆర్థికంగా అదుకోవాలని ఆళ్లగడ్డ గణేష్ ఉత్సవ కేంద్ర కమిటీ నిర్ణయించింది. ఇందులో భాగంగా గురువారం ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి భవనంలో గురువారం జరిగిన కార్యక్రమంలో మృతుని తల్లిదండ్రులైన నరసింహారెడ్డి, లీలావతి దంపతులకు గణేశ్ ఉత్సవ కేంద్ర సమితి గౌరవఅధ్యక్షులు,పారిశ్రామికత్త టీఎంసీ వేణుగోపాల్, జిల్లా కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు లాయర్ నీలకంఠం, ఆవుల విజయభాస్కర్ రెడ్డి,చేతుల మీదుగా రూ. లక్ష నగదు ఆర్థిక సాయం అందించారు. మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదృక్షులు లాయర్ శివప్రసాద్ , మురళీధర్ గౌడ్, ఉపాధ్యక్షులు ప్రజ్ఞా నరసింహారెడ్డి, తిరుపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోముల శ్రీనివాసరెడ్డి, కోశాధికారి దామోదర్ రెడ్డి,నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## ఆధార్ తరహాలో భూధార్...

ఒంగోలు, అక్టోబరు 5, ఏపీ ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియ కొనసాగుతోంది. రీసర్వే పూర్తిన గ్రామాల్లో భూముల రికార్డుల స్వరూపారాన్ని మార్చేందుకు... సర్వే నంబర్ల స్థానంలో ల్యాండ్ పార్సిల్ మ్యాప్ నెంబర్లను అమలుచేస్తుంది.ఏపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వేను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. డ్రోన్, ఏరియల్, డీజీపీఎస్ ద్వారా భూములను సర్వే చేస్తున్నారు. బ్రిటీష్ కాలంలో భూములను సర్వే చేసి ఇచ్చిన నంబర్లు ఇప్పటికీ రికార్డుల్లో కొనసాగుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. దీంతో భూముల రికార్డుల స్వరూపాన్ని పూర్తిగా మార్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టింది. ప్రస్తుత సర్వే నంబర్లు స్థానంలో ల్యాండ్ పార్సిల్ మ్యాప్ (ఒఖం) నెంబర్లు అమలు చేయబోతుంది. ఇప్పటికే సర్వే పూర్తైన 2 వేలకు పైగా జరుగనున్నాయని తెలిపింది.శతాబ్దాల కాలం నాటి సర్వే నంబర్లే ఇంకా భూముల రికార్డుల్లో కొనసాగుతున్నాయని, ఒక సర్వే నంబరులో 2 నుంచి 10 కన్నా ఎక్కువ మంది భూయజమానులు ఉన్నారని అధికారులు గుర్తించారు. దీంతో భూయజమానుల మధ్య సమస్యలు, వివాదాలు తలెత్తుతున్నాయని తెలిపారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్...

## బ్లాస్ట్ ఫర్నేస్ మూసివేత

విశాఖపట్టణం, అక్టోబరు 5, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం రోజుకో రకంగా వ్యవహరిస్తోంది. ఒకవైపు అనుకూలంగా మాట్లాడుతూనే, తెరవెనుక చేయాల్సిందంతా చేస్తూనే ఉంది. వారం రోజుల క్రితం బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిచిపోయిందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ లేదంటూనే ప్లాంటు ఊపిరి తీసే చర్యలు కొనసాగుతున్నాయి. ఉత్పత్తి ప్రక్రియలో కీలకమైన బ్లాస్ట్‌ఫర్నేస్-3 ఏడాదిన్నరగా మూతపడింది. తాజాగా ముడిసరకు కొరతతో మరో ఫర్నేస్ షట్‌డౌన్ చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం పొంచి ఉందని స్టీల్ ప్లాంట్ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి ఉన్న రెండు బ్లాస్ట్‌ఫర్నేస్‌లో రోజుకొకటి చొప్పున 12 గంటల పాటు నిర్వహణ పేరుతో నిలిపివేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుతం రెండు ఫర్నేస్‌లను నడిపించడానికి అవసరమైన ఇనుప ఖనిజాన్ని బహిరంగమార్కెట్‌లో కొనాలని చూస్తున్నా, నిధులు సమకూర్చుకోవడానికి తంటాలు పడాల్సి వస్తోంది. బ్యాంకువడ్డీలు, ఉద్యోగుల పీఎఫ్‌లు, పన్నులకు సైతం డబ్బుల్లేక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అక్టోబరులో ఇప్పటి వరకు జీతాలివ్వలేదు. 8,900 మందికిపైగా కార్మికులు, 4,800 మందికిపైగా ఉద్యోగులకు సుమారు రూ.80 కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. అసలే ఆర్థికసంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న విశాఖ ఉక్కుకు రూ.2వేల కోట్ల రుణసాయం చేసి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోలేదు. చివరకు కార్మికులు, ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులకూ కష్టాలు తప్పడం లేదు. నిత్యం 21 వేల టన్నుల ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్నప్పటికీ 19 నెలలుగా రోజుకు 12 వేల టన్నులే ఉత్పత్తి అవుతోంది. ఆరు నెలలుగా ఎన్ఎండీసీ నుంచి ఆశించినంత ఇనుప ఖనిజం సరఫరా జరగడం లేదు. కిరండోల్, బైలదిల్లా గనుల నుంచి రోజూ 4-5 రేక్‌ల ఇనుప ఖనిజం సరఫరా చేయాల్సి ఉంది. ప్రతి రోజు రెండు రేక్‌లే మించి రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. కర్ణాటకలోని గనుల నుంచి ఇనుప ఖనిజం తెచ్చుకోవాలని వైజాగ్ స్టీల్ ప్లాంట్ యాజమాన్యాని ఎన్ఎండీసీ సూచించింది. కర్ణాటక నుంచి ఇనుప ఖనిజం తెచ్చుకోవాలంటే ఆర్థికంగా భారంతో కూడుకున్న వ్యవహారం అవుతుంది. ప్రస్తుతం ప్లాంటులో రెండు రోజులకు సరపడా మాత్రమే ముడిసరకు నిల్వలు మాత్రమే ఉన్నాయిమరోవైపు ప్లాంటు నుంచి ఉత్పత్తి ధరలకు స్టీలు కొనాలని, ముందుగా రూ.2వేల కోట్ల మేర ఆర్థికసాయం అందించాలని కార్మిక, ఉద్యోగసంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాయి. అయితే జగన్ ప్రభుత్వం కంటితుడుపు చర్యలు చేపట్టిందనే విమర్శలు వస్తున్నాయి. సీఎంఓ నుంచి పరిశ్రమల మంత్రిత్వశాఖకు, అక్కడి నుంచి కమిషనరేట్‌కు లేఖలు పంపింది. చివరకు జిల్లా పరిశ్రమలశాఖ అధికారులకు ఆదేశాలిచ్చి సాధ్యాసాధ్యాల పరిశీలన బాధ్యత అప్పగించారు. విశాఖ ఉక్కు నుంచి జీఎస్టీ, ఇతర పన్నుల రూపంలో రాష్ట్రానికి 9% వాటా కింద ఏటా వందల కోట్లు జమ అవుతోంది. కేంద్రంపై ఒత్తిడి తెచ్చో, లేక రాష్ట్రప్రభుత్వ పథకాలకు అవసరమైన ఉక్కును ప్లాంటు నుంచి కొనుగోలు చేసో ఆదుకోవచ్చని కార్మికసంఘాలు అంటున్నాయి. మరోవైపు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని డిమాండు చేస్తూ...కార్మికులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు

# వైసీపీలో వారసులొస్తున్నారు...

గుంటూరు, అక్టోబరు 5, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వారసుల ఎంట్రీ ఉత్కంఠ రేపుతోంది. వచ్చే ఎన్నికల్లో వారసులను దించాలని కీలక నేతలు అంతా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే పలువురు మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు తమ వారసులను ప్రజల్లోకి తీసుకెళ్తున్నారు. ఇంకొందరైతే వేదికలపై ప్రకటించేస్తున్నారు కూడా. ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు తాము వచ్చే ఎన్నికల్లో పోటీ చేయలేమని తమ వారసులను బరిలోకి దించేందుకు అవకాశం ఇవ్వాలంటూ కూడా వేడుకుంటున్నారు. ఇటీవలి కాలం వరకూ సీనియర్లే పోటీ చేయాలని జగన్ ఒత్తిడి చేస్తున్నారు. కానీ ఇప్పుడు క్రమంగా మనసు మార్చుకుంటున్నారని పలువురికి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారని చెబుతున్నారు. ఆరు నెలల కిందట ఈ సారి వారసుల పోటీకి అంగీకరించేది లేదని జగన్ తన వద్దకు ప్రతిపాదనలతో వచ్చిన వారికి తేల్చి చెప్పారు. మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో వారసుల పొలిటికల్ ఎంట్రీకి సీఎం జగన్ గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ఇప్పటికే సీట్ల ఖరారుపై ఫోకస్ సైతం పెట్టారు. ఇదే సమయంలో సీనియర్ నేతలు పలువురు తమ వారుసులను రంగంలోకి దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీలోని సీనియర్ నేతలు పలువురు తమ వారసులకు సీట్ల విషయంలో సీఎం జగన్ తో సమావేశం అవుతున్నారు. అనేక కారణాలు తెలియజేస్తూ తమ వారసులకు గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నారు నేతలు. గతంలో సాధ్యం కాదని జగన్ చెప్పినా ఇప్పుడు కొంత మందికి గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వారసుల ఎంట్రీ విషయంలో కొందరికి మినహాయింపు ఇచ్చారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి కుమారుడు పొలిటికల్ ఎంట్రీకి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తోంది. అలాగే మాజీమంత్రి పేర్ని నాని కుమారుడు పేర్ని కిట్టు రాజకీయ ప్రవేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి కి కూడా గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఇదే తరహాలో శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామ్ భూపాల్ రెడ్డి, చెన్నకేశవ్ రెడ్డి, బాలినేని శ్రీనివాసరెడ్డి వంటి వారు తమ వారసులకు సీట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తాఫా తన కుమార్తెకు టిక్కెట్ కన్ఫర్మ్ చేసుకున్నారని చెబుతున్నారు. రేపల్లె నుంచి రాజ్యసభ ఎంపీ మోపిదేవి వెంకటరమణ సైతం తనయుడికి ఈసారి టికెట్ కన్ ఫర్మ్ చేసుకునే పనిలో పడ్డారు. వీరే కాదు స్పీకర్ తమ్మినేని సీతారాం, ధర్మాన కృష్ణ ప్రసాద్, పినిపే విశ్వరూప్, తిప్పల నాగిరెడ్డి ఇలా పలువురు నేతలు సైతం తమ వారసుల ఎంట్రీకి పక్కాగా ప్లాన్స్ వేస్తున్నారు. వీరితోపాటు రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ తనయుడు సూర్యప్రకాశ్ ను వచ్చే ఎన్నికల్లో బరిలోకి దించాలని యోచిస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంలో రామచంద్రాపురం రాజకీయంలో చిచ్చు మె?దలైంది.ధర్మాన ప్రసాదరావు ఇక తాను రెస్ట్ తీసుకుంటానని తన కుమారుడికి చాన్సివ్వాలని జగన్ కు చెప్పారు. అయితే జగన్ మాత్రం ఈ సారి మీరే పోటీ చేయాలని అడిగారని చెబుతున్నారు. కానీ ధర్మాన మాత్రం కుమారుడికే టిక్కెట్ ఇప్పించాలని రాజకీయం చేస్తున్నారు బహిరంగ ప్రకటనలు చేయడం ద్వారా హైకమాండ్ పై ఒత్తిడి పెంచే ప్రయత్నం చేస్తున్నారు. చివరిగా టిక్కెట్లు ఖరారు చేసే వరకూ సీనియర్లు వారుసల కోసమే ప్రయత్నం చేయనున్నారు.

## కొత్త అధ్యక్షుల తప్పదా

తిరుపతి, అక్టోబరు 5, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయనున్న జిల్లా పార్టీ అధ్యక్షులను ఆ పదవుల నుంచి తొలగిస్తారనే ప్రచారం వైసీపీలో ఊపందుకుంది. రెండు పదవుల్లో ఉన్న వారిని నియోజకవర్గం బాధ్యతలకు పరిమితం చేయనున్నాయి. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసే సిట్టింగ్ ఎమ్మెల్యే వైకాపా జిల్లా అధ్యక్షుల మార్పు ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుత ఎమ్మెల్యేలను పార్టీ జిల్లా బాధ్యతలను తప్పించాలని వైసీపీ అధిష్టానం భావిస్తోంది. 2022లో జరిగిన మంత్రి వర్గ విస్తరణ తర్వాత పలు జిల్లాల్లో అధ్యక్షులను మార్చారు. అప్పట్లో మంత్రి పదవులు కోల్పోయిన వారి స్థాయికి ఏ మాత్రంగా తగ్గకుండా జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. తాజాగా అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుం డటంతో నియోజక వర్గ బాధ్యతలతో పాటు జిల్లా బాధ్యతల్ని సమన్వయం చేసుకోవడం కష్టంగా ఉందని పలువురు ఎమ్మెల్యేలు అధిష్టానం దృష్టికి తీసుకురావడంతో వారిని నియోజక వర్గాలకు పరిమితం చేయాలని అధిష్టానం భావిస్తోంది .ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న వారిలో అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షురాలిగా కె.భాగ్యలక్ష్మి కాకినాడ జిల్లాకు కురసాల కన్నబాబు, కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా పొన్నాడ వెంకట సతీష్‌కుమార్, పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్?ర చెరుకువాడ శ్రీరంగనాథరాజు, తూర్పు గోదావరిలో జక్కంపూడి రాజా, ఏలూరులో ఆళ్ల నాని, కృష్ణాజిల్లాలో పేర్ని వెంకటరామయ్య, ఎన్టీఆర్ జిల్లాలో వెలంపల్లి శ్రీనివాస్ పల్నాడులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, నంద్యాలలో కాటసాని రాంభూపాల్‌రెడ్డి, సత్యసాయి జిల్లాలో శంకరనారాయణ , అన్నమయ్య జిల్లాలో గడికోట శ్రీకాంత్‌రెడ్డి

## కడప - తాడిపత్రి రహదారి పై రోడ్డు ప్రమాదం

### యువకుడి మృతి

కడప,కడప తాడిపత్రి రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ముద్దనూరు మండలం యామారం వద్ద జరిగిన ప్రమాదంలో మోటార్ బైక్ ను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో బైకు పై ప్రయాణిస్తున్న యువకుడు మృతి చెందాడు. మృతుడు విధులు ముగించుకొని తిరిగి ఇంటికి వెనున్న సమయంలో ప్రమాదం జరిగింది. ప్రమాదం లో యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుడు ముద్దనూరు మండలం ఆరెడ్డి పల్లి గ్రామానికి చెందిన గంగన్న గా గుర్తించారు. వెనక నుండి ఐచర్ వాహనం ఢీకొట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఢీకొన్న వాహనం కోసం గాలిస్తున్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి ఎస్ఎస్ఏ ఉద్యోగులు



అనంతపురం ప్రతినిధి సమగ్ర శిక్ష అభియాన్ కింద పది సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగులకు రెగ్యులర్ చేయాలని సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు డిమాండ్ చేశారుఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్నటువంటి నిరసన కార్యక్రమాలలో భాగంగా నల్ల బ్యాడ్జీలతో అనంతపురం జిల్లా కూడేరు మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయం ముందు అభియాన్ కింద పని చేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు ఆంజనేయులు కంప్యూటర్ ఆపరేటర్లు ఆదంబి సీఆర్పీలు వెంకటరమణ మేరీ శివ ఐఆర్టీలు మెసెంజర్లు పి టి ఐ ఎస్ ఉద్యోగులు దాదాపు రెండు గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం వారు మాట్లాడుతూ ఎంటిఎస్ అమలు చేయాలన్నారు గత నాలుగు నెలలుగా వేతనాలు లేకుండా తాము ఇబ్బందులు గురయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు గత ప్రభుత్వంలో లేని విధంగా ప్రస్తుత ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగాలను మరింత ఒత్తిడికి గురి చేస్తుందని వారు విమర్శించారు ఇది ఇలాగే కొనసాగితే దశలవారీగా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు ఇప్పటికైనా సర్వ శిక్ష అభియాన్ కింద పని చేసినటువంటి కాంట్రాక్టు ఉద్యోగులను గుర్తించి వారికి ఎంటిఎస్ అమలు చేస్తూ రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వారికి ప్రతి నెల జీతాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కొరకోడు కుంటెన్న మీనుగా సురేంద్ర బాబు కే నాగమణి సుజాత తదితర ఉద్యోగులు పాల్గొన్నారు

## రాజగోపురం నిర్మాణం కు విరాళం అందజేసిన సింధనూరు వాస్తవ్యులు.



కౌతాళం అక్టోబర్ 05విభారె న్యూస్. శ్రీ నరసింహ ఈరన్న స్వామి దేవస్థాన రాజగోపుర నిర్మాణం కొరకు సిందనూరు వాస్తవ్యులు పి నాగ శంకర్ రెడ్డి మరియు కుటుంబ సభ్యులు వారు ?.60001/- విరాళంగా చెల్లించియున్నారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి దర్శనం, స్వామివారి శేష వస్త్రాము, లడ్డూ ప్రసాదాలు,ఆశీర్వాదాలు కల్పించి,బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో దేవస్థాన సీనియర్ అసిస్టెంట్ రామలింగారెడ్డి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు సోదరులకు, చిరు వ్యాపారులకు చేయూత.

**- వారి అభివృద్ధే సహకార బ్యాంకు ధ్యేయం.**

**- కే డి సి సి చైర్మన్ శ్రీమతి ఎస్ వి విజయ మనోహరి.**

కర్నూలు అక్టోబర్ 05 విభారె న్యూస్.గురువారం సహకార కేంద్ర బ్యాంకు కార్యాలయం లో శ్రీమతి ఎస్ వి విజయ మనోహరి మాజీ ఎమ్మెల్యే ఎన్ వి మోహన్ రెడ్డి సి ఈ ఓ రామాంజనేయులుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ గురువారం ఈనాడు పత్రిక లో పూర్తి అవాస్థవాలు తో కథనాలు వ్రాసి బ్యాంక్ యొక్క ప్రతిష్ట తో పాటు తమ కుటుంబం పై బురద చల్లే ప్రయత్నం అని ఆమె తీవ్ర స్థాయిలో ఖండించారు. ముక్యంగా బ్యాంక్ యొక్క సేవలు చిన్న వ్యాపారం చేసుకొనే బ్రతికే వారికీ విస్తరణ చేయాలనే ఉద్దేశ ము తో నాబార్డ్ వారి సహకారం తో వారికీ లోన్ లు అందచేసే మంచి కార్యక్రమం నకు శ్రీకారం చేసాం అని, ఇవి ఏవి తెలుసుకోకుండా తాము టికెట్ కొఱకు నగరం లోనే లోన్ లు ఇస్తున్నామని వాస్తవ విరుద్ధ ముగా వ్రాసారు అని, బ్యాంక్ టర్నవోర్ 3400 కోట్లు అని దాన్ని ముఖ్య మంత్రి జగన్నన్న స్ఫూర్తి తో 4300 కోట్లు చేయాలనే ద్యేయం తో పనిచేస్తూ ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ప్రవేశపెట్టిన సొసైటీ లకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. తాను పదవి చేపట్టి రెండు నెలలు అయ్యింది అని బ్యాంక్ లో ఎన్నో మార్పులు చేస్తూ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలనీ సంకల్ప ము అని ఇకనుంచి అయిన ఈనాడు పత్రిక ఎవరో చెప్పే వాటిని కాకుండ వాస్తవం లు ప్రచురించాలని, పార్టీ టికెట్ గెలిచే వారికీ జగన్న న్న ఇస్తారు అని దానికొఱకు తమకుటుం బం దిగజారుడు రాజకీయాలు చేయదు అని తెలి పారు. కార్యక్రమం లో బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ సెంటర్లలో ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలి.. సిఐటియు డిమాండ్



విభారె న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 5 అంగన్వాడి సెంటర్లలో గర్భిణీలు,బాలింతలకు అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ యాప్ ను రద్దు చేయాలని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శోభారాణి,సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,పట్టణ,మండల అధ్యక్షులు నక్కిశ్రీకాంత్,పి.రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ అరుణ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 1వ తేదీ నుండి గర్భిణీలు,బాలింతలకు టేక్ హోమ్ రేషన్ అమలు చేస్తున్నదని,సరుకులు,బాల సంజీవిని,పాలు,గుడ్లు ఇచ్చే సందర్భంలో ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని నిర్ణయించింది అన్నారు.అంగన్వాడి సెంటర్లకు ఇచ్చిన ఫోన్లు సక్రమంగా పనిచేయడం లేదని,మారుమూల ప్రాంతాలు,ఏజెన్సీ మండలాలలో నెట్ సిగ్నల్ సక్రమంగా ఉండడం లేదని,5వ తేదీ లోపు ఎఫ్ఆర్ఎస్ వేయించాలని అంటున్నారని,అప్పటికి పాలు, వైయస్సార్ కిట్లు రావడం లేదని,ఫోన్లు పని చేయక పోవడం వలన లబ్ధిదారులు వచ్చినప్పుడు సిగ్నల్స్ ఉండక పదే పదే తిరగవలసి వస్తున్నదన్నారు.ఈ నెలలో నమోదు చేసుకున్న కొత్త గర్భవతి గాని,బాలింత గాని వచ్చే నెలలో ఫీడింగ్ ఇవ్వాలని చేసిన నిర్ణయం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు.పేద గర్భిణీలు,బాలింతలు పనుల నిమిత్తం ఫస్ట్ ఫేస్ తీసుకొని సెకండ్ ఫేస్ కు వేరే ఊరు వెళితే వారికి ఫీడింగ్ ఇవ్వలేమని,ఎందుకు ఇవ్వలేదని అంగన్వాడీల పైన ఒత్తిడి పెడుతున్నారన్నారు.అనారోగ్య సమస్యలు బెడ్ రెస్ట్ ఉన్న వాళ్లకు కూడా ఎఫ్ఆర్ఎస్ అమలు చేయాలని బలవంతం చేస్తున్నారన్నారు.దీనివలన గర్భిణీలు,బాలింతలతో పాటు అంగన్వాడీలు కూడా ఇబ్బందులకు,మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందువలన ప్రభుత్వం సానుకూలంగా ఆలోచించి గర్భిణీలు,బాలింతలకు అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ యాప్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.గతంలో మాదిరిగానే వారికి సరుకులు అందజేసి సంతకాలు తీసుకునే విధంగా అవకాశం కల్పించాలని లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు దేవకృపమ్మ,సుగుణమ్మ,స్టెనో రాజు,ఎస్ఎఫ్ఐ నాయకురాలు ఇర్ఫానా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావేదిక కూల్చినప్పట్టనుండే వైసిపి పతనం మొదలైంది...

పాదయాత్రలో చెప్పింది ఏంటి ఇప్పుడు చేస్తున్నది ఏంటి

అంబేద్కర్ రాజ్యాంగం పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు

డోన్ రిలే నిరాహార దీక్షలో వైసీపీ పై మండిపడ్డ నాగేశ్వరరావు యాదవ్







విభారె న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 5 చంద్రబాబు నాయుడు గారి అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం డోన్ లో తెలుగుదేశం పార్టీ డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో, బేతంచెర్ల మండలం, ఎస్ కొట్టాల మహిళా సోదరీమణులంత రిలే నిరాహార దీక్ష చేపట్టడం జరిగినది ఈ దీక్షకు తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ వై నాగేశ్వరరావు యాదవ్,రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ,మురళీకృష్ణ, శ్రీనివాసులు, అరుణ్,రఫీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలపడం జరిగినది.దీక్ష శిబిరంలో నాగేశ్వరరావు యాదవ్ గారు మాట్లాడుతూ:ముఖ్యమంత్రిగా పనిచేసి,విజన్ ఉన్న నాయకుడిగా ప్రపంచ దేశాల నలుమూలలకి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా తెలుగు యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత, మహా నాయకుడు మన నారా చంద్రబాబునాయుడు. అలాంటి నాయకున్ని ఎస్ఐఆర్ లో పేరు లేకుండా అరెస్టు చేయడం దారుణం. ప్రపంచంలో నలుమూలల ధర్మాల రూపంలో, ఉద్యమ రూపంలో వారి యొక్క నిరసన తెలియజేస్తూ ఉన్నారు. మీరు ప్రజా వేదిక కుల్చినప్పటి నుంచి ప్రజా ధనాన్ని వృధా చేశారు ఈ వైసీపీ సైకో ముఖ్యమంత్రి. చంద్రబాబునాయుడు సంపదని సృష్టిస్తే దాన్ని ఏదో ఒక ఆఫీస్ ఉపయోగించుకోవాల్సిన దాన్ని కూల్చివేయడం జరిగింది. అక్కడ నుంచి మొదలుపెడితే ఇప్పటివరకు అనేక కుంభకోణాలు,అనేక కబ్జాలు.ఆ రోజు మీరు పాదయాత్రలో చెప్పింది ఏంటి? ఈరోజు మీరు చేస్తూది ఏంటని,రాజకీయ కక్షతో సైకో ముఖ్యమంత్రిని ప్రపంచ మేధావులు అంత ప్రశ్నిస్తున్నారు. ఈ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు. తిరిగి మళ్లీ అధికారాన్ని దక్కించుకోవాలని సైకో ముఖ్యమంత్రి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని మీ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మే స్థితిలో లేరు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం. తిరిగి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడం ఖాయం.ప్రజాక్షేత్రం లో ప్రజలు వాళ్ల ఓటు హక్కు తో మీకు బుద్ధి చెబుతారన్నారు . దీక్షలో కూర్చున్న వారు నాగమణి, జ్యోతి, లక్ష్మీదేవి,నారాయణమ్మ, గీతమ్మ, ప్రమీల, నాగలక్ష్మమ్మ, రమాదేవి, పుల్లమ్మ, నీలావతి, దేవమ్మ, లక్ష్మీదేవి, సుజాత, నాగరాణి, పుష్పవతి, మాధవి, పార్వతి, రాధా, రుక్మిణి, అనురాధ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలు క్షేమమే మా ధ్యేయం ఎమ్మెల్యే బాలినాగి రెడ్డి

సచివాలయం, ఆర్బీకే. కొత్త భవనాలను ప్రారంభం





పెద్దకడబూరు అక్టోబరు 05:( విభారె న్యూస్)పెద్దకడబూరు మండల హనుమాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రాలయం నియోజక వర్గం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు క్షేమమే తన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంటి దగ్గరకే మెరుగైన వైద్యం ప్రజలు ఆరోగ్యం పలు జాగ్రత్తలు తీసుకుంటున్న ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారు టీడీపీ అధినేత చంద్రబాబు విషయంలో చట్టం తన పని తాను చేస్తుందని, బాబు తప్పు చేశాడు కాబట్టే జైలుకు వెళ్లారని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి స్పష్టం చేశారు. బాబు తప్పు చేసి జైలుకెళితే ఇక్కడి టీడీపీ నేత రోజు తన కార్యకర్తలను బలవంతంగా మంత్రాలయానికి పిలిపించి డ్యాన్స్ వేయిస్తున్నారని ఎన్నో అభివృద్ధి పనులు చూసి అలాగే ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రారంభించారు. రూ. 40 లక్షల వ్యయంతో గ్రామ సచివాలయం, రూ. 20 లక్షల 21. 80 లక్షల వ్యయంతో నూతన భవనాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఇందులో వైసీపీ నేతలు పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శిగా బొగ్గుల పరమేష్




పెద్దకడబూరు అక్టోబరు 05 :( విభారె న్యూస్)పెద్దకడబూరు మండలంలోని బోగ్గుల పరమేష్ బోగ్గుల జోసెఫ్ఐఎన్ టీయుసీ జిల్లా కమిటీలో పెద్దకడబూరు గ్రామానికి చెందిన ఇద్దరికి స్థానం లభించింది. గురువారం కర్నూలులో ఐఎన్ టీయుసీ ఆఫీసులో జిల్లా అధ్యక్షులు బతకన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పెద్దకడబూరుకు చెందిన బొగ్గుల పరమేష్ ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శిగా, బొగ్గుల జోసఫ్ జిల్లా ఉపాధ్యక్షులుగా, దయ్యాల హాజీజ్ మండల అధ్యక్షులుగా ఎంపికయ్యారు. ఇందుకు సంబంధించిన దృవీకరణ పత్రాలను జిల్లా అధ్యక్షులు బతకన్న అందజేశారు.

## కర్ణాటక మద్యం పట్టివేత....



విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 5 గురువారం బేతంచేర్ల మండలములోని ఖీ.నా. రంగాపురం గ్రామము వద్ద కర్ణాటక కు చెందిన 90 ఎశ్రీ పరిమాణం కలిగిన 61 ఒరిజినల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్స్ కర్ణాటక మద్యం ను గుర్తించినట్లు డోన్ ఎక్స్చేంజ్ ఎస్సై భీమ లింగం తెలిపారు. పట్టుబడిన ముల్లగుర్తి మధుభూపాలుడు అను వ్యక్తి ని అరెస్ట్ చేసి విచారించగా డోన్ పట్టణమునకు చెందిన దూదేకుల దస్తగిరి మరియు దూదేకుల షేక్షా వలి మద్యం సరఫరా చేస్తారు అని తెలపడం అయినది. పై తెలిపిన ముగ్గురి వ్యక్తుల మీద కేసు రిజిస్టర్ చేసి, పట్టుబడిన ముద్దాయిలను జే ఎఫ్ ఎం సి డోన్ వారు ముందర హాజరు పరిచి రిమాండ్ కు తరలించినట్లు ఆయన తెలిపారు .

## అష్టమి సందర్భంగా కాలభైరవ హోమం



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 విభారె న్యూస్.శ్రీ కాలభైరవ హోమం (శుక్రవారం సాయంకాలం 5-30 గంటలకు బహుళ అష్టమి సందర్భంగా జాతక సమస్యలు, నవగ్రహ దోష నివారణకు, మానసిక సమస్యల నివారణకు శ్రీ కాలభైరవ స్వామి వారిని పూజించడం హోమమును ఆచరించడం వలన అనుకూల ఫలితాలను ఇస్తాయి. కాలభైరవ హోమ వివరములకు సంప్రదించగలరు -89194959191)సంపూర్ణకాలభైరవహోమం- 35002) హోమ సంకల్పం-116దేవాలయం ఫోన్ పే గూగుల్ పే నెంబర్. 889612377

## పోటీ తత్వంలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం. - డివైఎఫ్ఐ.

ఎమ్మిగనూరు అక్టోబర్ 05 విభారె న్యూస్.గురువారం రోజు పట్టణంలో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సురేష్, డివైఎఫ్ఐ పట్టణ నాయకులు అజిత్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యత అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, విద్యార్థినిలకు, వైష్ణవి జూనియర్ కాలేజ్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా మొదటి బహుమతిగా కే.అక్షయ సెకండ్ ఇయర్ హెచ్ఈసీ, రెండో బహుమతిగా జి.వర్షిని ఫస్ట్ ఇయర్ ఎంపీసీ,మూడో బహుమతిగా డి.శిరీష సెకండియర్ బైపీసీ గెలుపొందిన విజేతలకు, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ విజయ రాణి కాలేజీ లెక్చరర్స్ రవి ప్రభాన్,నగేష్ తదితరులు బహుమతులు ప్రధానం చేసి విద్యార్థినులను అభినందించారు.. అలాగే వైష్ణవి కాలేజీలో కళాశాల చైర్మన్ గడిగే లింగప్ప మరియు ప్రిన్సిపల్ మునెప్ప ఆధ్వర్యంలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల ఛాంబర్ లో బహుమతులు ఇవ్వడం జరిగింది.. వైష్ణవి కళాశాల గెలుపొందిన విద్యార్థులు మొదటి బహుమతిగా సీ.వాసవి బైపిసి సెకండ్ ఇయర్, రెండో బహుమతిగా బి.రాజేశ్వరి ఎంపిహెచ్డబ్ల్యు ఫస్టియర్, మూడో బహుమతిగా జి.పరశు రాం సిఇసీ ఫస్టియర్.. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం మరియు సృజనాత్మకత ను వెలికి తీసే విధంగా సమాజం పట్ల అవగాహన కలిగించే విధంగా ఇలాంటి వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలియజేశారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి పరీక్షల్లో పాల్గొని విద్యార్థులు విద్యతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని పేర్కొన్నారు..





EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190